నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- సీడబ్ల్యూసీ మెంబర్ వంశీచందర్‌రెడ్డి




నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ మెంబర్ వంశీ చందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు.. జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఎమ్మెల్యేలు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి బీజేపీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హోంమంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా బడుగు ,బలహీన వర్గాలలో ఆందోళన కలిగిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుంటే.. ఉద్దేశపూర్వకంగానే పార్లమెంటులో ఎంపీలపై దాడి జరిగిందని అన్నారు. దేశ విభజన చేయడమే బీజేపీ అసలు ఉద్దేశం అని అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబెద్దుల్లా కొత్వాల్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన అనుచితమైన వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని, దేశానికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావుకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ పీ వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సీజె బెనహర్, అజ్మత్ ఆలి,ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని వినతి..

భారత రాజ్యాంగ రచన అధ్యక్షులు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి కలెక్టర్ ద్వారా వినతి పంపాలని విశ్వసనీత దళిత బహు జన ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య మాదిగ, రామచంద్రయ్య, శాంతి కుమార్, పెంటయ్య, వెంకట నరసింహ యాదవ్, వెంకట్ రాములు,తిమ్మప్ప ,సుదర్శన్, చంద్రశేఖర్, రవీందర్, రాఘవచారి మాట్లా డుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ తన సొంత ఆలోచనలతో దేశ విదేశాల ప్రజాస్వామ్య ఆలోచనలను భారతదేశ సమిలిత సాంస్కృతులను జోడించి రాజ్యాంగ రచన చేశారని అన్నారు. భారతదేశాన్ని లోతైన అధ్యయనం చేసి ప్రజాస్వామిక లౌకిక విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని అవమానపరచి అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రిని తక్షణమే మంత్రి వర్గంనుంచి బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

హక్కులపై ప్రజలు చైతన్యవంతం కావాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వినియోగదారుల హక్కులపై ప్రజల్లో చైతన్యం రావాలని రెవెన్యూ అదన కలెక్టర్ మోహన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జాతీయ వినియో గదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహి ంచిన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక అంశంతో జాతీయ వినియోగ దారుల దినోత్సవం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం "డిజిటల్ విధానం,వర్చువల్ విచారణల ద్వారా వినియోదారుల న్యాయం"అనే అంశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ యుగంలో ఏ విషయమైనా తొందరగా వ్యాపిస్తుందని అన్నారు. ప్రజల బలహీనతల తో వ్యాపారులు వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వ్యాపారం లో నిజాయితీ కరువై, నాణ్యత లేని నకిలీ వస్తువులు అమ్మకం,సేవా లోపం వంటి సమస్యలు వినియోగదారులు ఎదురుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ వినియోగడారుడిగా నాణ్యమైన వస్తువులు,సేవలు పొందే హక్కు కలిగి ఉన్నారని అన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ బాల లింగయ్య హక్కుల తో పాటు బాధ్యతలు గుర్తించాలని అన్నారు . రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ మాజీ సభ్యులు ఆడమ్స్ మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ చట్టం వినియోగదారుల పక్షపాతి అని అన్నారు. వినియోగదారుల ఉద్యమం ప్రజలలోకి తీసుకు వెళ్లాలని అన్నారు. ఈ సమావేశం లో జడ్.పీ.సీ. ఈ. ఓ వెంకట్‌రెడ్డి,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా తూనికలు, కొలతల అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూలో కొల్లూరు విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని కొల్లూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా న్యూ పవర్ కుంపు ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో రతన్ టాటా మెమోరియల్ ఆల్ స్టైల్ 2024 టోర్నమెంట్ నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. అబ్బు 14 ఇయర్స్ ఫైటింగ్ విభాగంలో ఆర్ మల్లికార్జున్ సెకండ్ ప్లేస్ సాధించగా బిలో 14 ఇయర్స్ లో జె సాయికృష్ణ ఫస్ట్ ప్లేస్ సాధించాడు . వీరిని న్యూ మార్క్స్ కుంపు తెలంగాణ చీఫ్ ఇన్స్పెక్టర్ బాలరాజ్ మాస్టర్ రంగారెడ్డి జిల్లా చీఫ్ రమేష్ మాస్టర్ అభినందించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నవ తెలంగాణ - మిడ్జిల్

మండల కేంద్రంతోపాటు వాడియాల, వేముల, వస్పుల, దోనూర్, కొత్తూరు, మల్లాపూర్, వల్లపు రావ్ పల్లి, కంచనపల్లి, గ్రామాల్లో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామా లలో పాస్టర్లు జాన్, సువార్త రాజ్, పరిమళ రాజ్, దేవదాస్ నాయుడు, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళుతూ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రధాన వీధుల గుండా తిరిగి ఏసుక్రీస్తు జననం గురించి పాటల ద్వారా ప్రజలకు వివరించారు. వాడియాల గ్రామంలో యేసు క్రీస్తు జననంపై చిన్నారులు నాటికలు, పాటలు, డాన్స్, గొల్ల సుద్దుల ద్వారా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, రాజామణి, రుతమ్మ, శోభారాణి, వజ్ర, అనిత, ధనలక్ష్మీ, వెంకటయ్య రత్నం, దావీదు, ఆ గ్రామాల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ..
గండీడ్ మండల టీ.ఎస్.యూటీఎఫ్ మద్దతు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర కళాశాల ముందు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు 15 రోజుల నుంచి చేస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం గండీడ్ మండల టీ. ఎస్.యూటీ.ఎఫ్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య సంఘీభావం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షను విద్యా శాఖలో విలీనం చేయాలని, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజులు ప్రసూతి సెలవులు అమలు చేయాలని, ఉద్యోగులు రిటైర్మెంట్ అయినప్పుడు రూ. 20 లక్షల అమౌంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఉద్యోగం చేస్తూ మరణిస్తే రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

రాజకీయంగా యాదవులకు సముచిత స్థానం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మన ప్రయోజనాలను సాధించుకుందాం
- ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

యాదవులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా సముచితస్థానం కల్పిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో అఖిలభారత యాదవ మహాసభ పట్టణ అధ్యక్షుడులు తాటికొండ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అఖిలభారత యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కాలెండర్‌ను అవిష్కరించి మాట్లాడుతూ జిల్లాలో యాదవుల జనాభాను దృష్టిలో ఉంచుకొని లక్ష్మణ్ యాదవ్ కు మహబూబ్నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్ పదవి ఇచ్చినట్లు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా యాదవులకు తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. యాదవులంతా ఏకతాటిపై ఉంటూ, తమ ప్రభుత్వానికి అండగా నిలిస్తే రాబోవు రోజుల్లో మరిన్ని అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం యాదవుల నుంచి డీడీలు వసూలు చేసి గొర్రెల పంపిణీ చేయలేదన్నారు. తాను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి డీడీలు వాపస్ ఇప్పించినట్లు తెలిపారు.

మన ప్రయోజనాలను సాధించుకుందాం..

ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గం గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా మద్దతుగా నిలిచిందన్నారు. యాదవులంతా ప్రభుత్వానికి అండగా నిలిచి మన ప్రయోజనాలను సాధించుకు ందమన్నారు. గొర్రెల కాపరులకు రావల్సిన ఎన్సీడీసీ రు ణాలు, తదితర ప్రయోజనాల విష యంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే యాదవులకు సముచిత స్థానం కల్పించే బాధ్యత తనదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా శాసనసభ్యుల సహకారంతో యాదవుల ప్రయోజనాల కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా చైర్మన్ శాంతన్న యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్‌నరసయ్య యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.రవికుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ అధ్యక్షుడు సాయన్న యాదవ్, యువజన విభాగ అధ్యక్షుడు చందు యాదవ్, టీజీవో జిల్లా ఉపాధ్యక్షుడు బైకని బాలు యాదవ్, తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జుర్రు నారాయణ యాదవ్, తెలంగాణ యాదవ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోకులం వెంకటేష్ యాదవ్, యాదవ మహా సభ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్ మహబూబ్‌నగర్ గ్రామీణ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, హన్వాడ మండల అధ్యక్షులు, మెండే రాజు యాదవ్, నాయకులు బోయపల్లి రామకృష్ణ యాదవ్, చెన్నయ్య యాదవ్, కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్, రాఘవేంద్ర యాదవ్, మహేందర్ యాదవ్, మోహన్ యాదవ్, గోపాల్ యాదవ్, సత్యం యాదవ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కాళ్ల మీద తాము నిలబడాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణ తరగతులు అద్భుతంగా కొనసా గుతున్నాయని అన్నారు. మంగళవారం వివిధ ట్రేడ్లలో శిక్షణ పొందు తున్న 240 కి ఉచితంగా ఆయా ట్రేడ్ లకు సంబ ంధించిన మెటీరియల్స్‌ను ఆయన అంది ంచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ శిక్షణ సెంటర్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బా బు చేతుల మీదుగా ప్రారంభించుకున్నా మని, ఎక్కడ ఎవరికి పరిచయం చేసిన మహబూబ్ నగర్ ఫస్ట్, నవరత్నాలు గురించి చెప్పుతారని, ఇక్కడ శిక్షణ పొందుతున్న మహిళల గురించి మాట్లాడుతారని, మీరంతా శిక్షణ లో మంచి గా మెలుకువలు నేర్చుకోవాలన్నారు. మీరు ఇక్కడ నేర్చు కున్న ఈ శిక్షణ మీ జీవితానికి ఆధారం కావాలని, మీ కాళ్ళపైన మీరు నిలిచి మహబూబ్ నగర్ వారికే కాదు తెలంగాణ రాష్ట్రంలోని వారికి స్ఫూర్తిగా నిలవాలని, మీ తోటివారికి రోల్ మోడల్ గా ఎదగాలని, మీ అందరి సహకారం తో మహబూబ్ నగర్ బ్రాండ్ ఇమేజ్ ను ప్రపంచానికి పరిచయం చేయాలన్నదే నా ఆశయం అని చెప్పారు. మీరు కలలు నిజం కావాలని ఆకాంక్షించే వారిలో నేను మొదటి వ్యక్తిని అన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, రాములు యాదవ్, గుండా మనోహర్ పాల్గొన్నారు.

సాంస్కృతిక ఉత్సవాల ఆహ్వాన కమిటీ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో సుద్దాల హనుమంతు సాం స్కృతిక ఉత్సవాలు నిర్వాణ కోసం మంగళవారం రెడ్ క్రాస్ బిల్డింగ్ టీపీఎస్ కే జిల్లా కార్యదర్శి వీ. కురుమూర్తి అధ్యక్షతన సన్నా హక సమావేశంలో సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల మహ బూబ్‌నగర్ జిల్లా ఆహ్వాన కమిటీ ఎన్నికైంది. గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బెక్కం జనార్ధన్, గౌరవ సలహాదారు కె.ఎస్ రవికుమార్, జిల్లా కార్యదర్శి వీ. కురు మూర్తి ఉపాధ్యక్షులు మీసాల కుమ్మయ్య, వీ. పద్మప్రమోదు కార్యదర్శులు ప్రశాంత్, భరత్, రాము, బాలచంద్రుడు, కుర్మ య్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు టిపిఎస్కే రాష్ట్ర అధ్య క్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో కవులు,కళాకారులు రచయితలకు పుట్టినిల్లు అన్నారు. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కాలేజీ విద్యా ర్థులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కళాకా రులను సమీకరించి పెద్ద ఎత్తున సాంస్కృతిక ఉత్సవాలు జానపద నృత్యం, కవి సమ్మేళనం, ఏకపాత్ర అభిప్రా యాలు, పాటల పోటీలు,లఘు నాటికలు, కథలు, కోలాటాలు, చిత్రలేఖనాలు, డాన్సులు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీంతో జిల్లాలో మంచి వాతావరణాన్ని సృష్టించాలన్నారు. అంతరించిపోతున్న కళలు, కళాకారులను బ్రతికించడానికి ఈ ఉత్సవాలు తోడ్పతాయన్నారు. ఈ ఉత్సవాలకు ప్రముఖ కవులు, కళాకారులు సుద్దాల అశోక్ తేజ, గోరేటి వెంకన్న, జయరాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డులో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాలను స్వయంగా ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరిస్తున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క రాఘవేందర్ ,ఆనంతకిషన్ వార్డు ఆఫీసర్ కృష్ణయ్య లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిజాయితీగా పారదర్శకంగా ఎంపిక చేస్తున్నారన్నారు.ఇల్లు లేని వారికి ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మూడవ వార్డులో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యే విధంగా చూస్తామని వా ర్డు ఆఫీసర్ కృష్ణయ్య పేర్కొన్నారు. సరస్వతి నగర్ రాజీవ్ నగర్ కాలనీలలో లబ్ధిదారుల వివరాలను సేకరించి నమోదు చేశారు. ఎలాంటి అవకతవకలు లేకుండా వివరాలు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు.

నవతెలంగాణ - నవాబ్‌పేట

ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండలంలోని కిషన్ గూడ కాకర్జాల చౌదూర్ గుబ్బడిగుచ్చ తండా కాకర్జాల తండాలలో లబ్ధిదారుల స్థలాలను మంగళవారం ఎంపీడీవో జయరాం నాయక్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం చేసుకోవాలి తెలిపారు.దీంతో పాటు కిషన్ గూడ చౌదూర్ వన్ నర్సరీలో మొక్కలు నాటేందుకు బ్యాగ్ ఫిల్లింగ్ విధానాన్ని పరిశీలించారు. నాణ్యమైన పండ్ల విత్తనాలను నాటాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఏపీఓ జ్యోతి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ షా ఉర్సు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ షా రహెమతుల్లా అలై 86వ ఉర్సు వేడుకలు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభకానున్నట్లు ముతవల్లీ మహ్మద్ అబ్దుల్ జమీర్ ఖాద్రీ వెల్లడించారు. మంగళవారం దర్గా సమీపంలోని మజీద్‌లో ఉర్సు వేడుకల పోస్టర్లను ఆవిష్క రిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28వ తేదీన గుస్లేషరీఫ్ (జలాభిషేకం) ఉంటుందని తెలి పారు. అదే రోజు మధ్యాహ్నం జామియ నిజామియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ముఫ్తి ఖలీల్ అహ్మద్, ప్రొఫెసర్ ముఫ్తి జియావుద్దీన్ లను ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. 29న ఉర్సు వేడుకల్లో ప్రధాన ఘట్టమైన గంధోత్సవ వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు, ముతవల్లీ దర్గా నుంచి సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే గంధోత్సవ ఊరేగింపు ప్రధాన వీధుల గుండా దర్గా వరకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అనంతరం దర్గాలో చాదర్లు, పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 30న సాయంత్రం మగ్రిబ్ నమాజ్ అనంతరం దీపారాధన వేడుకలు ఉంటాయని, 31న ఉదయం ఫాతేహా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉర్సు వేడుకల్లో కర్నూల్ కు చెందిన తాహెర్షీ ఖాద్రీ పీఠాధిపతి మహ్మద్ పీర్ హుస్సేన్, హజ్రత్ హయతుల్లా భాషా ఖాద్రీ దుర్గా పీఠాధిపతి సయ్యద్ ఇనాయతుల్లా ఖాద్రీ, సైపుల్లా ఖాద్రీ, మౌలానా రిజ్వాన్ పాష ఖాద్రీ ముఖ్య అతిథులుగా పాల్గొం టారని తెలిపారు. వేడుకల్లో హైదరాబాద్ కు చెందిన జావిద్ అలీ, వాహెబ్ నియాజీ ఖవ్వాలీ అలపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా సున్ని ఉల్మా మషాయట్ బోర్డు ప్రధాన కార్యదర్శి మొహ సిన్ పాషా ఖద్రీ, వారిస్ పాషా ఖాద్రీ, అన్వర్ పాషా , అజీజ్ మాదుం, అహ్మద్ పాషా, ఖదిర్ అజిజ, మహ్మద్ జఫర్ , ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలి : బదిలీతండా వాసులు




నవ తెలంగాణ - రాజాపూర్

నిలిచిపోయిన బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలని రాజాపూర్ మండలంలోని కొర్ర తండా గ్రామ పంచాయతీలోని బదిలీ తండావాసులు మంగళవారం కోరారు. చాలా రోజుల తర్వాత మొట్ట మొదటిసారిగా బీటీ రోడ్డు మంజూరు కావడంతో గిరిజన తండావాసులు ఆనందపడ్డారు. రాఘవపూర్ క్రాస్ రోడ్ నుంచి బదిలీ తండా వరకు 1 కిలోమీటర్ ఉంటుందని, కేవలం 800 మీటర్లు మాత్రమే శాంక్షన్ కావడం జరిగిందని తెలిపారు. ఈ మధ్య కాలంలోనే బీటీ రోడ్డు పనుల ప్రారంభానికి రోడ్డు పనులు మరమ్మతులు చేస్తుండగా మధ్యలో ఒక 200 మీటర్ల దగ్గర రైతులు రోడ్డు పనులను అడ్డుకున్నారు. దీంతో దాదాపుగా రెండు నెలల పై అవుతుందని, రోడ్డు పనులు ఎందుకు నిలిపివేస్తున్నారని కాంట్రాక్టర్ రవీం దర్ అడిగితే ఆయనపై ఘర్షణకు దిగడంతో అతను వెను తిరిగి వెళ్లిపోయారు. తమకు పొలం తక్కు వ అవుతుందని గ్రామస్తులు చెప్పడంతో మీ పొలం సర్వే చేసుకోండి లేదా రోడ్డు సర్వే చేయించుకోండని కాంట్రాక్టర్ చెప్పడంతో రోడ్డుకు ఇరు వైపులా ఉన్నా రైతులు, తండావాసులు, గ్రామస్తులు కలిసి సర్వే చేయించడానికి రాజాపూర్ మండల సర్వేయర్ కి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. రాజాపూర్ మండల సర్వేయర్ మనోహర్ మూడు రోజులు సర్వే చేసి 33పిట్ల నక్ష రోడ్డుకు హద్దురాళ్ళు చూపించిన వినడం లేదు. రాఘవపూర్ గ్రామానికి చెందిన రైతులు ఐదారు మంది కలిసి గవర్నమెంట్ మండల సర్వేయర్ చేసిన సర్వేను తప్పు పడుతున్నారన్నారు. మండల సర్వేయర్ కి సర్వే చేయడానికి రావడం లేదని రాఘవపూర్ గ్రామంలో ఇంతకు ముందు వీఆర్ఏ గా పనిచేసిన గూళ్ళ నర్సింలు తమ పొలం సైడ్ రోడ్డు జరగదని తోటి వాళ్ళ తో కలిసి రోడ్డును అడ్డగిస్తున్నారని తెలిపారు. పిట్టల కృష్ణయ్య మీ తండాకు 33 ఫీట్ల రోడ్ అవసరమా 10ఫీట్లు చాలు అని ఎద్దేవ చేశారు. ఇందుకు స్పందించినా గిరిజనులు గిరిజన తండాలకు రోడ్డు అవసరం లేదా ఎందుకు అంత చిన్నచూపు చూస్తున్నారని ప్రశ్నించారు. దవఖాన సమస్య వచ్చినప్పుడు కనీసం అంబు లెన్స్ కూడా రాని పరిస్థితి నేటికీ ఉందని, గిరిజన తండాలకు రోడ్డు ఆపాలని కక్ష పూరితంగా గ్రామస్తులు కావాలని రోడ్డు వేయకూడదనే దురుద్దేశంతో నక్ష రోడ్డును ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని తెలిపారు. నక్ష రోడ్డుపైనే ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టారు. అదేవిధంగా నక్ష రోడ్డుపైనే బోరు బావి వేయించారు. ఈ విషయంపై రాజాపూర్ తహసీల్దార్‌తో చెప్పడం జరిగింని తండ వాసులు పేర్కొన్నారు. త్వరలోనే మరొక్కసారి సర్వేయర్ తో సర్వే చేసి సరి చేయిస్తాను అని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు15, 20 రోజులు గడుస్తున్నా కూడా రెవెన్యూ సిబ్బంది స్పందించడం లేదని, లీడర్లకు చెప్పినా పట్టించుకోవడం లేదని, గిరిజన తండాల రోడ్డు విషయంలో అందరూ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్ త్వరలోనే యాక్షన్ తీసుకొని బీటీ రోడ్డు వేసలా చూడాలని గిరిజన తండావాసులు కోరుతున్నారు. లేనిచో గిరిజన సంఘాలతో కలిసి తండా ప్రజలు అందరూ కలెక్టరేట్ ఆఫీస్ కి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొక్యానాయక్, జేమ్లా నాయక్, బద్రు నాయక్, రాములు, రాజు, పాండు పర్శ, ప్రసాద్, హరి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి : తహసీల్దార్



నవతెలంగాణ - మిడ్జిల్

ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి పంచాయతీ కార్యదర్శి , ఇందిరమ్మ కమిటీల సభ్యులు వెళ్లి ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని , అర్హులైన పేదల ఇళ్లను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని తహసీల్దార్ యూపీ రాజు సూచించారు. మంగళవారం మండలంలోని వాడియాల, వేముల, మసి గుండ్లపల్లి గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులతో కలిసి 17 మంది లబ్దిదారు ఇళ్లను తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పరిశీలించాలని పంచాయతీ కార్య దర్శిలకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను పరిశీలించాలని పేర్కొన్నారు. అన్ని గ్రా మాల్లో సర్వే పూర్తయ్యాక జిల్లా అధికారులకు నివేదికలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు, లాలు, మధు కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం..



జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాలిటీలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్న తప్పేటి కృష్ణయ్య సోమ వారం సాయంత్రం మృతి చెందారు. మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్ప లత, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఉదయం ఇందిరానగర్ లోని ఆయన నివాసంలో మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.అంత్యక్రియల నిమిత్తం మున్సిపాలిటీ తరపున బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు శశికిరణ్, జ్యోతి, బుక్క మహేష్, లత, మున్సి పల్ ఉద్యోగి జగదీష్, కోనేటి నరసింహులు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

• అదనపు కలెక్టర్ జీ.వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-వనపర్తి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జీ. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ, అమ్మాయిపల్లి గ్రామాల్లో ఐకేపి, సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి అల్లె శ్రీనివాసులు



నవతెలంగాణ- పెబ్బేరు

ప్రభుత్వ ఆసపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆల్లె శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి జనరల్ ఓపి, డెలివరీ, ఇన్‌పేషెంట్ హాజరు రిజిస్టర్లు, ఫార్మసీ రూం, వ్యాక్సిన్ రూం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్లు తక్కువగా ఉన్నారని త్వరలో నియమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యా ధికారి రాకేశ్‌రెడ్డి ,శ్రీహరీనాథ్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, హెల్త్ సూపర్ వైజరు పార్వతి, ఫార్మా సిస్ట్ కుమారి, రాజేష్ గౌడ్ ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ- వనపర్తి

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సూచన మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, టీబీ పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. కలెకట్రేట్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యో గులు, సిబ్బంది శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించు కున్నారు. మొత్తం 182 మం ది శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోగా 27 మందికి డయాబెటిస్ నిర్ధారణ అయి నట్లు, పదిమందికి బీపీ నిర్ధారణమైనట్లు, టీబి ఎక్సరే 113 మందికి చేయగా మూడు అనుమానిత కేసులు నమోదైనట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, సాయినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇటుకల యూనిట్లను నెలకొల్పండి

మహిళా సమాఖ్య సభ్యులు, నిరుద్యోగ యువత ఇసుక, బూడిద, సిమెంట్‌తో చేసిన ఇటు కల తయారీ యూనిట్లు నెలకొల్పేందుకు ముందుకు రావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 5 సంవత్సరాల్లో దాదాపు 4.5 లక్షల ఇళ్లు నిర్మించబోతుందన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను సిమెంట్ లేదా బూడిదతో తయారు చేసిన ఇటుకలను వాడేందుకు అనుమతించింది. అందువల్ల స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు, నిరుద్యోగ యువత ముందుకు వచ్చి ప్రతి మండలంలో కనీసం 3 సిమెంట్ ఇటుకల యూనిట్లు నెలకొల్పేందుకు ముందుకు రావాలని సూచించారు. ఆసక్తి గల మహిళలు, యువత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు.

గిరిజన భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ -వనపర్తి

జిల్లాలో గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామ శివారులో నిర్మిస్తున్న గిరిజన భవన్ పనులను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. గిరిజన భవన్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-వనపర్తి

వినియోగదారులు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో వినియోగదారులకు హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని, అదేవిధంగా వర్చువల్ హియరింగ్ ద్వారా సకాలంలో సత్వర న్యాయం పొందవచ్చు అని చెప్పారు. ఈ సేవల విషయంలో అందరూ అవగాహన కలిగి వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం రమేష్, ఇతర అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

చెరుకు తరలించేందుకు అనుమతి ఇవ్వండి



సీఐ శివకుమార్‌కు వినతిపత్రమిస్తున్న రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

చెరుకు తరలించేందుకు అనుమతి ఇవ్వాలంటూ మంగళవారం చెరుకు సంఘం (తెలంగాణ రైతు సంఘం అనుబంధం) ఆధ్వర్యంలో ఆత్మకూరు సీఐ శివకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జేఎస్ గోపి మాట్లాడుతూ అమరచింత, ఆత్మకూర్ మండలాల నుండి రైతుల నుండి కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ కి సంబంధించిన అగ్రిమెంట్ ప్రకారం చెరుకుని లారీలు, ట్రాక్టర్లతో కంపెనీకి తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. మదనాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలను ఆపుతున్నారన్నారు. వాహనాలను ఆపడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి.వెంకటేష్, రైతు సంఘం నాయకులు దేవస్వామి, అరుణ్‌కుమార్, అంజి,మోహన్ పాల్గొన్నారు.

పెద్ద దగడ గ్రామాభివృద్ధికి కృషి

• కాంగ్రెస్ నాయకుడు జూపల్లి అరుణ్



గ్రామస్తులతో మాట్లాడుతున్న జూపల్లి అరుణ్

నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్ అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి పెద్ద దగడ గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పలు కాలనీల్లో రోడ్లు శిథిలావస్థకు చేరాయని, డ్రైనేజీలు , సీసీ రోడ్లు లేక , స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వివరించారు. ఓ వృద్ధురాలు పింఛన్ రావడంలేదని అరుణ్ దృష్టికి తెచ్చింది. ఈ సందర్భంగా జూపల్లి అరుణ్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం అధికారులు, మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మతేజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ సురేందర్ సింగ్ మాజీ ఎంపీటీసీ పుష్పావతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో, జూపల్లి అరుణ్ కు సమస్యలను వివరిస్తున్న మాజీ సర్పంచ్

విద్యకు 6శాతం కేటాయించాలి

• టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు

నవతెలంగాణ- వనపర్తి

విద్యకు జీడీపీలో ఆరు శాతం బడ్జెట్ కేటాయించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే.జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులో ఉన్నప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి పట్టణంలో ఎంవైఎస్ ఫంక్షన్ హాల్‌లో విద్యా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి ప్రసాద్‌గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. విద్యా, ఆరోగ్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులో అందించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వాలపై ఉందన్నారు. విద్య పేద ప్రజలకు అందని ద్రాక్షగా ఉందని, కార్పొరేటీ కరణ పెరిగిపోవడం వల్ల ఈ విద్య పేద ప్రజలకు అందుకుండ పోతుందని వారు ఆరోపించారు. జాతీయ విద్యా విధానం పేరుతో ప్రాథమిక, ఉన్నత విద్యారంగాన్ని ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తుందని ఆరోపించారు. విద్యకు అధిక నిధులు కేటాయించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, ఆయా పాఠశాలలో మౌలిక కల్పనకు రూపకల్పనచేయాలని అన్నారు. వీటిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది అన్నారు. విద్య కాషాయీకరణ పెరిగిపోవడం వల్ల అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు.

టీఎస్ యూటీఎఫ్‌యే కాపాడుతుంది

ప్రాథమిక, ఉన్నత విద్యా రంగాన్ని టీఎస్ యూటీఎఫ్ కాపాడే విధానంగా పనిచేస్తుందని రాష్ట్ర కార్యదర్శి సింహాచలం అన్నారు. జిల్లా 5వ ప్రతినిధుల మహా సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాథమిక విద్యను రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని,పేద విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులపోస్టులను భర్తీ చేయాలని ఉపాధ్యా యులకు రావాల్సిన నాలుగు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా కమిటీ ఎన్నిక

అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎస్.రవిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డి.కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా బి. వెంకటేష్, కే.జ్యోతి, జిల్లా కోశాధికారిగా టీ.తిమ్మప్ప, కార్యదర్శిగా హమీద్, సభ్యులుగా శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవి, సూరయ్య, బక్కన్న, ఏ.వెంకటేష్, మురళి, అగ్రప్ప, అరుణ అశ్విని, రియాజ్, బాలీశ్వర్, అయోధ్య రాములు, చెన్నకేశవులు, జి.కృష్ణను సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గోపాల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని, టీఎస్ యూటీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అమిద్, కే.జ్యో తి, జిల్లా కోశాధికారి బి.వెంకటేష్, ఎంఈఓలు పి.శ్రీనివాస్ గౌడ్, బి.శ్రీనివాసులు, డీఎస్ఓ ఎం. శ్రీనివాసులు, కవి జనజ్వాల, రాజారాం ప్రకాష్, ఎస్సీఎస్టీ విజి లెన్స్ కమిటీ సభ్యుడు నాగరాజు, అరుణ, అనసూయ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు

మెడికల్ కళాశాల భూ బాధిత రైతుల ప్లాట్లకు ఎన్‌ఓసీ ఇవ్వాలి

• రైతు సంఘం రాష్ట్ర నాయకుడు జబ్బార్



నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ, ప్రభుత్వ కార్యాలయాలకు భూములు ఇచ్చిన రైతులతో రైతు సంఘం జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా రాష్ట్ర నాయకుడు ఎండీ.జబ్బార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీకి, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు మరి కుంట, నాగవరం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 200, 86లో 200 కుటుం బాలు పైగా వంద సంవత్సరాల నుండి 170 ఎకరాలు భూములు సాగు చేస్తూ బతుకుతున్నారన్నారు. భూములను అప్పటి ప్రభుత్వం రైతులతో ఒప్పందాలు చేసుకొని 1081 ప్లాట్లను రైతులకు ఇచ్చారన్నారు. కానీ అవి అమ్మడానికి కొన డానికి ఉండే విధంగా నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇస్తామని అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నేటి వరకు ఇవ్వకపోవడంవల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నా య కులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్‌ఓసి లు ఇప్పిస్తామని చెప్పారన్నారు. కావున స్థానిక ఎమ్మెల్యే తుడి మెఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షుడు జిల్లెల చిన్నారెడ్డి బాధిత రైతుల ప్లాట్లకు ఎన్‌ఓసి లు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఇండ్లు కట్టించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి, రైతులు రాములు, తిరుపతి నాయక్, చంద్ర నాయక్, రాజశేఖర్, అశోక్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

యాసంగి సాగుకు నీరు విడుదల చేయాలి



జూరాల ఎస్ఈకి వినతిపత్రమిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

యాసంగి పంటకు సాగునీటిని విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ పెబ్బేరు పట్టణ, ఉమ్మడి మండల అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జూరాల ప్రాజెక్టు ఎస్ఈకి వినతిపత్రం అదజేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ యాసంగి పంట కోసం నారుమళ్లు వేసుకొని రైతులు నీళ్ల కోసం ఎదురు చూస్తున్నారని, అసలు నీళ్లు వస్తాయా రావా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారన్నారు. వ్యవసాయమే జీవనదారంగా బతుకుతున్న రైతుల కడుపు కొట్టొద్దని వారు డిమాండ్ చేశారు. .యాసంగికి సాగునీళ్లు లేవు అనడం ప్రభుత్వం అసమర్ధతేనన్నారు. ఇరిగేషన్ బోర్డ్ సమావేశం పెట్టకుండా ఒక డిప్యూటీ తో ఎలా ప్రకటన ఇప్పిస్తారని మండిపడ్డారు. ఎక్కడ నీళ్లు ఇస్తే పంటలు పండుతాయో అని భయపడుతున్నారని ఎందుకంటే పండిన పంటలు కొనాల్సి వద్దుందని, బోనస్ ఇయ్యాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే హరిఘోస పడతారని కేసీఆర్ అన్నట్లుగానే ఈ ప్రభుత్వం వ్యవహార శైలి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మెన్ కర్రె స్వామి, సింగల్ విండో చైర్మన్ జగ న్నాథం నాయుడు, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి సుమతి, పార్వతి, బాబు, వేణు, సీనియర్ నాయకులు పెద్దింటి వెంకటేష్, విశ్వరూపం, రాజశేఖర్, మధు, సత్యం, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, యూత్ అధ్యక్షులు నరేష్, మన్యం, యాదగిరి, వడ్డె శీను, బాలస్వామి, ఆనంద్, వీరస్వామి, రామచంద్రారెడ్డి, శివరాజ్, గోవిందు, శేఖరాచారి, గణేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో ఏఐఎస్ఎఫ్ నిరసన



నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో రూ.7800 కోట్లకు పైగా ఉన్న విద్యార్థుల పెండింగ్ ఎ .జు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్‌లో కళ్లకు నల్లని గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రియింబర్స్మెంట్ చెల్లింక పోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందును పాలకులకు కనిపంచడం లేదని, అందుకే కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ పైనే ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం బకాయిలను చెల్లించలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుందన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వం నిధులు విడుదలక చేయకపోవడంతో ఫీజులు కట్టమని, కళాశాలల నుంచి పంపేస్తున్నారని, పాసైన విద్యార్థులకు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం మాజీ నాయకుడు గోపాలకృష్ణ, చంద్రశేఖర్, మోహన్, అరవింద్, గణేష్, శివ, బన్నీ, చరణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తిప్పుడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నందకిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శి బిరం కొనసాగుతుందన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వారు ఈ శిబిరానికి హాజరు కావాలని, శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డ్ లేదా రేషన్ కార్డు కుటుంబ సభ్యులలో ఒకరి సెల్ ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని ఆయన సూచించారు. వైద్య శిబిరాన్ని అవకాశాన్ని ఆత్మకూరు పట్టణం, మండలం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

జీపీ కార్మికులకు మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని ములమల గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులకు మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి మెటీరియల్‌పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజు వీధులు, కాలువలు శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జైపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

నవతెలంగాణ- వనపర్తి

గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జిల్లా కేంద్రానికి చెందిన ఏడవ వార్డు ప్రజల సమస్య ను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిష్కరించారు. వార్డు ప్రజలు కౌన్సిలర్ నక్క రాములుకు సమాచారం ఇవ్వగా కౌన్సిలర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి రెండు బోర్లు వేయించారు. తిరుమల కాలనీలో 2 ఇంచుల నీళ్లు, పీర్లగుట్టలో ఇంచు నర నీళ్లు వచ్చాయని తెలిపారు. వార్డు ప్రజలు కౌన్సిలర్ నక్క రాములు సంతోషం వ్యక్తం చేస్తూ నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వక్ఫ్ బోర్డ్ నెంబర్ రేష్మ బేగం, వసీం, అస్లం, జాంగిర్, శీను, బేకరీ శ్రీనివాసులు, నిరంజన్ యాదవ్, ఆంజనేయులు, వెంకటయ్య ,అంజనమ్మ నిమ్మకాయల పద్మ, రాములమ్మ ,అనంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం

జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవన్న నాయుడు

నవతెలంగాణ -వనపర్తి



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్య దర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు తెలం గాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ డా. చిమ శ్రీనివాస్ మండ్ల దేవన్న నాయుడుకు నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2002 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్య మంలో చురు కుగా పాల్గొన్నందుకు రాష్ట్ర కమిటీ గుర్తించి దేవన్న నాయుడును వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిందన్నారు. ఈ సం దర్భంగా మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులు స్వరాష్ట్రం కోసం తన జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన వనపర్తి జిల్లా ఉద్యమకారులకు, తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ కు, రాష్ట్ర కన్వీనర్ వనపర్తి గద్దర్ రాజారామ్ ప్రకా ష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తి ఎమ్మెల్యే మెఘా రెడ్డి సహకారంతో ఉద్యమకారుల ఐక్యత హక్కుల సాధన కోసం మరింత కృషి చేస్తానని దేవన్న నాయుడు తెలిపారు.

నవతెలంగాణ

3

నాగర్‌కర్నూల్

బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామంలో మంగళవారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో సభ రాజ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఇమాన్యుయల్ హాజరై మాట్లాడారు. అనంతరం గతంలో ముక్కిడిగుండం గ్రామ పాఠశాలలో పనిచేసి ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు శైలజ, చంద్రశేఖర్, భారతి, రాధా, అనూషలకు వీడ్కోలు పలుకుతూ శాలువాలతో పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలని వదిలి వెళ్ళిపోతున్నందుకు చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీకాంతరెడ్డి, శేఖర్, శ్యామ్, నాగలక్ష్మి, కృష్ణమ్మ, మాజీ సర్పంచులు దశరథం, లోకేష్, వేణు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్, యూటీఎఫ్ నాయకులు కే.శంకర్ నాయక్, ఎండి.రబ్బానీ పాషా, ఏఎస్ఐ శక్రు నాయక్, శ్రీరాములు, మల్లయ్య, కాసిం పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నల్లాలను పరిశీలన

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మంచాలకట్ట గ్రామంలో మిషన్ భగీరథ నీరు ఇంటింటికి చేరుతుందా లేదా అని ఎంపీడీవో దేవేందర్, గ్రామ పచాయతీ కార్యదర్శి అశ్విని గ్రామాలలో పలుచోట్ల పరిశీలించారు. అనంతరం వారు పలు సూచనలను గ్రామ ప్రజలకు తెలిపారు. ఎవరూ మిషన్ భగీరథ నల్లాలకు కరెంటు మోటార్లను పెట్టకూడదని అలా పెడితే మంచినీరు ప్రతి ఇంటికి చేరదని వారు తెలిపారు. అలా పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని వారు సూచించారు. అనంతరం ఎంపీడీవో గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించి మిగిలిన సర్వేను త్వరగా పూర్తి చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి సూచించారు.

అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి



నవతెలంగాణ-పెంట్లవెల్లి

అంబేద్కర్‌పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ లు చెప్పాలని మంగళవారం పీవీ రావు మాలమహానాడు జాతీయ నాయకులు మూలే మేఘరాజు, రాష్ట్ర నాయకులు గోవు రాజు డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళ వారం పీవీ రావు మాలమహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన రహదారుల గుండ అంబేద్కర్ చిత్ర పటాలతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేశారు. అట్టడుగు వర్గాల ఆరాధ్యదైవం అంబేద్కర్ ను అనుచిత వ్యాఖ్యలతో అవమానించి దేశవ్యాప్త ఆందోళనకు కారణమైన అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరాఫ్ చేయాలన్నారు. అమిత్ షా వ్యాఖ్య లతో రాజ్యాంగాన్ని నమ్ముకున్న ప్రతి పౌరుని గుండెకు గాయమైందన్నారు. కార్యక్రమంలో పీవీ రావు మాలమహానాడు నాయకులు గోవురాజు, బిజ్జ వెంకటేష్, గోవు తిరుపతయ్య, బోడ చెన్నకేశవ, గోపాలకృష్ణ, ములే శివరాములు, ములే వెంకటస్వామి, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యలో ప్రవేశాలకు గడువు ఈ నెల 30

తెలంగాణ-పెద్దకొత్తపల్లి

పదోతరగతిలో చేరడానికి ఈనెల 30వ తేదీ వరకు గడువు పెంపొందించడం జరిగిందని మండల విద్యాధికారి కె.శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గడువును అపరాధ రుసుముతో పొడిగించినట్లు ఎంఈఓ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సార్వత్రిక 10వ తరగతిలో చేరడానికి కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9010210290 ను సంప్రదించాలని ఆయన కోరారు.

పెండింగ్ ఎస్టీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి

- మాజీ సర్పంచ్ సర్పంచ్ రామ్ లాల్ నాయక్



తెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలంలో ఎస్టీ కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకొని ఎలిజబుల్ అయిన వారికి నిధులను వెంటనే విడుద చేయాలని చంద్ర బండ తండా మాజీ సర్పంచ్ రామ్ లాల్ నాయక్ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బాల్య నాయక్‌ను కోరారు. చదువులోనూ, నాగరికతలోను వెనుకబడిన ఎస్టీలకు కార్పొరేషన్ నుంచి మంజూరైన నిధులు రాక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మాజీ సర్పంచ్ రామ్ లాల్ నాయక్ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కలిసి వినతిపత్రం అందజేచారు. ఆయన వెంటనే స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.మోహన్, జరుపల నరేష్, కేతావత్ రాజు, పాత్లాలావత్ సంతోష్, మెగావత్ భాష తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సెలవుల ఉత్తర్వులు ఇవ్వండి'

నవతెలంగాణ-నారాయణపేట

నవంబర్ నెలలో జరిగిన సామాజిక ఆర్థిక కుటుంబ సర్వే 2024లో పాల్గొన్న పర్యవేక్షణ, గణన సిబ్బందికి నవంబర్ నెలలోని 5 సాధారణ సెలవు దినాల్లో పని చేసినందుకు ఉపాధ్యాయులకు 5 సీసీఎల్‌లు, 2023, 2024 వేసవి సెలవులలో టీఏఎస్ఎస్, 2023 రెగ్యులర్ పదో తరగతి పరీక్షలు నిర్వహించిన వారికీ అర్జిత సెలవుల ప్రొసీడింగ్స్, 2024 దసరా సెలవులలో టీఏఎస్ఎస్ పరీక్షలు నిర్వహించిన వారికి సీసీఎల్‌లు మంజూరు చేయాలనీ కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందా రాజులుకు పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, పీఆర్‌టీయూ టీఎస్ పేట మండలం అధ్యక్షులు ఎం.రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం.జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మర్రి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్, హరీష్ రావు

నవతెలంగాణ-తిమ్మాజీపేట



నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు, మాజీ మంత్రులు హరీష్ రావు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం నేరేళ్లపల్లి గ్రామంలో మర్రి జంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జంగారెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆయనను ఓదార్చారు. ఇంట్లో మర్రి జనార్ధన్ రెడ్డినీ, భార్య మర్రి జమున రెడ్డినీ, మర్రి వెంకటరెడ్డిని తల్లినీ ఓదార్చారు. ఈనెల 20 శుక్రవారం రాత్రి మర్రి జనార్ధన్ రెడ్డి తండ్రి మర్రి జంగారెడ్డి అకాల మరణం చెందడంతో మాజీ ఎమ్మెల్యే నేరళ్లపల్లిలో ఐదవ రోజు కార్యక్రమానికి కేటీఆర్ హరీష్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్‌రెడ్డి, గువ్వల బాలరాజ్, జైపాల్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి, మాజీ రాష్ట్ర చైర్మన్ సాయిరజిని, మండల నాయకులు జోగు ప్రదీప్, రవీంద్రనాథ్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, హుస్సేని రజాక్, తార్సింగ్, కొత్త వెంకటేష్ పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా..

సాగునీరందిస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

ఉమామహేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నల్లమల్ల ప్రజలకు శాశ్వత సాగునీరు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బల్మూరు మండలం సమీపంలో నిర్మిస్తున్న శ్రీ ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి ప్రాజెక్టుపై మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రజా భవన్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బల్మూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన ప్రజలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రాంత రైతుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా శ్రీ ఉమామహేశ్వర ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు నిర్వాహణలో భూములు కోల్పోయిన రైతుల ప్రజలందరికీ నష్టపరిహారం అందజేస్తామని, బాధిత రైతు కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఎత్తిపోతల పథకానికి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు అందరూ సహకరించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి పాటుపడాలని రైతులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధికారులు, బల్మూరు మండల మండల కాంగ్రెస్ నాయకులు, అనంతవరం రైతులు, ప్రజలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'దళితుల భూముల దగ్గరికొస్తే ఆత్మహత్యలు చేసుకుంటాం'

- అధికారుల ముందే పెట్రోల్ పోసుకొని రైతు ఆత్మహత్యాయత్నం
- అడ్డుకున్న అధికారులు

నవతెలంగాణ-తాడూర్

మండల కేంద్రంలోని దళిత రైతుల భూముల బైపాస్ 167కె దళితుల భూములు ఇవ్వమని అధికారులను అడ్డుకున్న రైతులు పెట్రోల్ పోసుకొని ఆత్మ



హత్యకు పాల్పడ్డ రైతును అధికారులు అడ్డుకున్నారు. తాడూరు మండల కేంద్రంలో 167కె రహదారి సర్వే చేయడానికి వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తాడూరు ఊర్లోనే బైపాస్ చేయడానికి అన్ని సదుపాయాలు ఉన్న కుట్రపూరితంగా ధనవంతుల భూములు వదిలేసి కటిక నిరుపేదలైన దళితుల భూములపై తాడూరు 167 కే బైపాస్ ఎన్నుకొని మమ్మల్ని నానా తిప్పలు పెడుతున్నారని జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న తాడూరు మండలం భూముల ధరలు కోటి నుంచి కోటి 20 లక్షల దాకా భూమి ధర పలుకుతుందన్నారు. తమకు ఎకరా, రెండు ఎకరాల భూములు వ్యవసాయం చేసుకోవడానికి అనుగుణంగా ఉన్నాయని భూమి దున్నుకొని జీవనం సాగిస్తున్నామని భూమితోనే బతుకుతున్నామని తమ



కుటుంబాలు భూమి పోతే రోడ్డున పడతాయని కాబట్టి భూములు ఇవ్వమని రైతులు అధికారుల ముందు వ్యక్తం చేశారు. అనంతరం ఆర్ఐ సల్మాన్ సర్వే శ్రీధర్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఏనుపోతుల కాశన్న, చింత సత్తి, చింత కురుమూర్తి, మంచాల శేఖర్, ఏనుపోతుల ఆంజనేయులు, దళిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

లైంగిక వేధింపుల నుంచి పిల్లలను రక్షిద్దాం

- జిల్లా షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య

నవతెలంగాణ- తెలకపల్లి

లైంగిక వేధింపుల నుండి పిల్లలను రక్షిద్దామని జిల్లా షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య అన్నారు. మంగళవారం సీఎల్ఆర్ విద్యాసంస్థలో విద్యార్థులకు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మర్యాద ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన లైంగిక వేధింపుల నిర్మూలనపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లైంగిక వేధింపులకు పాల్పడకుండా జాగ్రత్త పాటించాలని కోరారు. పిల్లల అక్రమ రవాణా బాల్య వివాహాలులేని భారత దేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ శ్రీవిద్య, షీ టీమ్ వెంకటేశ్, ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి, కోనేరు సంస్థ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా



కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్, మొబిలైజర్ రజిత, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని మంగనూరు గ్రామానికి చెందిన వ్యక్తి వ్యవసాయ పొల్లంలో దున్నతున్న ట్రాక్టర్ ప్రమాదశాత్తు బోల్తాపడడంతో డ్రైవర్ శివతో పాటు ట్రాక్టర్‌పై కూర్చున్న తిమ్మగళ్ల మహేష్(18) అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని మంగనూర్ గ్రామానికి చెందిన మావిళ్ల బాలనాగయ్యకు చెందిన ట్రాక్టర్‌ను బాలమశయ్య అనే రైతు పొలం దున్నేందుకు కిరాయికి పంపాడు. ఆదే గ్రామానికి చెందిన డ్రైవర్ శివ పొలం దున్నుతుండగా పొలం యజమాని బంధువైన మృతుడు మహేష్ ట్రాక్టర్ పైకి ఎక్కి పక్కన కూర్చొని దున్నిస్తున్నాడు. ఈ క్రమంలో ఒకసారిగా ట్రాక్టర్ పైకి లేచి వెనకకు బోల్తాపడింది. డ్రైవర్ అప్రమత్తమై కిందకు దుంకి ప్రాణాలు దక్కించుకోగా, మహేష్‌పై ఇంజన్ పడి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతుడికి తల్లి శివలీల, చెల్లెలు ఉన్నారు.

గేదె కడుపులో..

ఏనుగును పోలిన వింత దూడ

నవతెలంగాణ -బిజినేపల్లి



నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం గంగారం గ్రామంలో గేదే కడుపులో ఏనుగును పోలిన వింత దూడ పుట్టింది. గంగారం గ్రామానికి చెందిన మల్లేపల్లి అంజన్ రెడ్డి అనే రైతుకు చెందిన గేదే మంగళవారం మధ్యాహ్నం వింత ఆకారంలో ఉన్న దూడకు జన్మనిచ్చింది. దూడను పరిశీలించగా ఏనుగుకు ఉన్నట్లు తొండం. పెద్ద పెద్ద చెవులు, తోక ఉండడం ఆ రైతు కుటుంబం ఆశ్చర్యం చెందారు. ఈ విషయం అనోట ఈనోట ఊరంతా దావనంలా పాకడంతో వింత దూడను చూసేందుకు గ్రామస్తులంతా తండోపతండాలుగా ఎగబడ్డారు.

ఈ విషయంపై పశువైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ రెడ్డిని సంప్రదించగా జన్యుపరమైన లోపాల కారణంగా అక్కడక్కడ ఇలాంటి దూడలు జన్మించిన బతుకవని వివరించారు.

ఈ సేవ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఈ సేవ కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీనిధి ప్రారంభించారు. ఈ సేవలు ద్వారా న్యాయవాదులు కచ్చిదారులు ఆన్‌లైన్‌లో కేసులు ఫైల్ చేయడం, కేసుల వివరాలు తెలుసుకోవడం, సాక్షులని వీడియో కాలింగ్ ద్వారా విచారణ చేయడం, మోటార్ వెహికల్ ఫైన్సు ఇతర చిన్న చిన్న నేరాలకు సంబంధించిన ఫైన్ చెల్లించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాపురం రాజేందర్, సీనియర్ న్యాయవాదులు సత్తయ్య, భాస్కర్ రెడ్డి, వెంకటశెట్టి, శ్రీధర్ రావు, మస్తాన్, సుధాకర్, వెంకటేశ్వరరావు, మల్లేష్, కొయ్యల శ్రీను, వినోద్, సరిత, కోర్టు సిబ్బంది కోర్టు పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

18ఏళ్లు నిండిన ప్రతి మహిళను మహిళా సంఘంలో సభ్యురాలుగా చేర్పించాలి

- ఎంపీవో బ్రాహ్మచారి



నవతెలంగాణ-తాడూర్

18ఏళ్ల నిండిన ప్రతి మహిళను మహిళల గ్రూపులలో చేర్పించి మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయుట అవసరమని ఎంపీడీవో బ్రహ్మచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మహిళలందరూ కూడా ఆర్థికంగా ఎదుగుటకు సంఘాలే మార్గాలని ఈ విధంగా మిగిలిపోయిన మహిళలందరినీ కూడా సంఘాల్లో చేర్పించి వారి ఆర్థిక అభివృద్ధికి మనందరం తోడ్పడాలని సమావేశంలో పాల్గొన్న మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు వీవోఏలు ఉద్దేశించి ప్రసంగించారు. అందుకు సంబంధించిన విధివిధానాలను ఏ విధంగా అనుసరించాలో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, ఐకేపీ ఏపీఎం సీసీలు తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమాతోనే జీవితాలకు ధీమా

- పోస్టల్ సబ్ డివిజన్ అధికారి సృజన



నవతెలంగాణ-తెలకపల్లి

జీవిత బీమాతోనే భవిష్యత్తులో కుటుంబాలకు జీవితాలకు భరోసా ఉంటుందని నాగర్‌కర్నూల్ సబ్ డివిజన్ అధికారి సృజన్ నాయక్ అన్నారు. మంగళవారం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు హెల్త్ ఇన్సూరెన్స్‌పై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని,దీనికోసం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో హెల్త్ ఇన్సూరెన్స్ ప్రారంభిస్తున్నదని అన్నారు. దీనిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఒక సంవత్సరం కాలం ప్రీమియం రూ.2,200 ఉంటుందని ఇంట్లో నలుగురు సభ్యులకు రూ.15 లక్షల వరకు వర్తిస్తుందని అన్నారు. 18ఏళ్ల నుంచి 60ఏళ్లు ఉన్నవారు పాలసీ తీసుకోవచ్చని ఆయన తెలిపారు. పాలసీ చేసిన 30 రోజుల తర్వాత ఇది వర్తిస్తుందని మిగతా ప్రవేట్ పాలసీలకన్న పోస్టల్ డిపార్ట్‌మెంట్ పాలసీ ఎంతో తక్కువగా ఉంటుందని, దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, ఐపీపీబీ బ్రాంచ్ మేనేజర్ యశస్వి, ఎంఓలు మహిమూద్ ఖాన్, జగన్ గౌడ్, బీపీఎంలు శంకర య్య, పి.రాములు, రమాదేవి, మల్లేష్, వెంకటమ్మ, ఇందిరమ్మ, బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్ చేయుటకు ఫీల్డ్ సర్వే



పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చేందుకు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు పెద్ద చెరువు కట్టను ఫీల్డ్ సర్వే చేయడం జరిగిందని ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డీఈ నాగేశ్వరరావు, ఏఈలు బాలకృష్ణ, పూర్ణా చందర్, గ్రామ మాజీ సర్పంచ్ రాధ బాలస్వామి, గ్రామ మాజీ ఎంపీటీసీ డి.రవి కుమార్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బీరం భాస్కర్ రెడ్డి, వంగూరి రామకృష్ణ, వంగూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణయుగంలో విద్యారంగం

- కాంగ్రెస్ పాలనలో అధిక నిధులు
- నాణ్యమైన బోజనం ద్వారానే అనారోగ్యాలు దూరం
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి
- రమేష్ కుమార్ డిఈఓ నాగర్‌కర్నూల్ జిల్లా

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యారంగానికి స్వర్ణయుగం మొదలయ్యింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి అధిక నిధులు ఇచ్చి నాణ్యమైన విద్య కోసం బాటలు వేస్తున్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రతి ఒకరు కృషి చేయాలని నాగర్‌కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. ఏడాది పూర్తయ్యి కొత్త సంవత్సరం 2025 మొదలవుతున్న సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : మధ్యాహ్న భోజనం విషయంలో వస్తున్న విమర్శలపై మీ వివరణ ఏమిటి?

డీఈఓ : మేము మధ్యాహ్న భోజనం విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నాం. ముఖ్యంగా పర్యవేక్షణ పెంచాం. వంట సరుకులు, పాత్రలు, మొదలు కొని వంట చేసే విధానం విషయంలోనూ.. మేమూ అత్యంత శ్రద్ధ వహిస్తున్నాం. ఎక్కడ ఏ చిన్న పొరపాటు రాకుండా చూస్తున్నాం. నిఘా పెంచి నాణ్యతలో రాజీలేకుండా వంట చేస్తున్నాం.

నవ : పాఠశాలలు, విద్యార్థుల సంఖ్య ఏమిటి?



డీఈఓ : ఉన్నత పాఠశాలు 131 ప్రాథమికోన్నత పాఠశాలలు 125, ప్రాథిమిక పాఠశాలలు 560 ఉన్నాయి. 1,28,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. 411 అమ్మ ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. జిల్లాకు రూ.6 కోట్లు వచ్చాయి. వీటితో చేత మైనర్ రిపేర్ చేసి మౌళిక వసతులు కల్పిస్తున్నాం. నీళ్ల, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్లు, బెంచీల వంటి వాటిని ఏర్పాటు చేస్తున్నాం. మున్సిపాల్టీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ రంగాల ఆధ్వర్యంలో పనులు చేయిస్తున్నాం.

నవ : మధ్యాహ్న భోజనం విషయంలో మీరు ఎటువంటి జాగ్రతలు తీసుకుంటున్నారు?

డీఈఓ : ముఖ్యంగా బాధ్యతలను ఎంఇఓకు అప్పగించాం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైతం పర్యవేక్షణ చేయాల్సి ఉంది. ముఖ్యంగా పర్యవేక్షణ కమిటి భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డిస్తున్నాం.

నవ : గతం కంటే మంచి ఫలితాల కోసం మీరు ఎటువంటి కృషి చేస్తున్నారు?

డీఈఓ : 2023లో రాష్ట్రంలో మనం పదో తరగతిలో 20వ స్థానంలో ఉన్నాం. ఈసారి సింగిల్ డిజిటల్ సంఖ్య కోసం ప్రయత్నం చేస్తున్నాం. పదవ తరగతి పరీక్షలు సీమీపిస్తున్నాం. ప్రత్యేక క్లాసుల ద్వారా శిక్షన ఇపిస్తున్నాం. సాయం కాలం ఉదయం క్లాసుల ద్వారా శిక్షణ ఇచ్చి మంచి ర్యాంకు కోసం ప్రయత్నం చేస్తున్నాం.

నవ : మీరు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి?

డీఈఓ : ప్రతిభ కోసం పాటు పడాలి. తప్ప ర్యాంకుల కోసం కాదు. అందరూ ఉత్తీర్ణులు అవ్వడానికి కృషి చేయాలి. కొందరు నూటికి నూరు మార్కులు సాదిస్తే.. మరికొందరు ఫెయిల్ అవుతున్నారు. ఇది సరికాదు. పాఠశాలలో నూటికి 100 మంది ఉత్తీర్ణత కోసం కృషి చేస్తున్నాం. ఇప్పటికే ఈవెనింగ్ తరగతలతో 10 విద్యార్థులను సంవత్సర పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. గతంలో ఈ జిల్లా తెలంగాణలో 20వ స్థానంలో ఉండేది. ఈసారి సింగిల్ డిజిట్ వచ్చేలా ఉపాద్యాయులు కృషి చేస్తున్నారు. దీనికి పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు సహకరించాలని కోరుతున్నాం.

బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి

- తహసీల్దార్ సరిత రాణి, ఎంపీడీఓ చెన్నయ్య



నవతెలంగాణ - గట్టు

బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలని తహసీల్దార్ సరిత రాణి, ఎంపీడీఓ చెన్నయ్యలు సూచించారు. మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ సంక్షేమంపై మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ (ఎంసీపీసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరిత రాణి, ఎంపీడీఓ చెన్నయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ బాలలందరు శ్వేచ్ఛాయుత వాతా వరణంలో పెరగాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా పిల్లల భవిష్యత్‌పై ఉందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు, సంబంధిత అధికారుల గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బడిబయటి పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరిన పిల్లలను మళ్లీ పాఠశాల మధ్యలో మానేయకుండా చూసుకోవాలన్నారు. పిల్లలతో పనులను చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేశ భవిష్యత్తు పిల్లల పై ఆధారపడి ఉందని, బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని, విద్యతో పాటు ఆటల్లో రాణించాలని అన్నారు. బాలలపై ఏవిధమైన వేధిం పులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆన ందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అని అన్నారు . బాల్యం పిల్లల హక్కు అని అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు బాలల పై జరిగే శారీ రక, మానసిక, లైంగిక వేధింపుల నుంచి రక్షణకు చైతన్యం కావాలన్నారు. ఈ సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ హేమలత, డీసీపీవో నరసింహ, ఎంపీవో రవికుమార్, నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ అఫ్జల్, ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్, ఏఎస్ఐ అయ్యన్న, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఏపీఎం సాంబశివుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఎంపీఎఫ్ కో ఆర్డినేటర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

- బాసు శ్యామల హనుమంతు నాయుడు



నవతెలంగాణ - గట్టు

క్రీడలతోనే మానసికోల్లాసం అని బాసు శ్యామల హనుమంతు నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని బోయాలగూడెంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (గట్టు తిమ్మప్ప) బ్రహ్మోత్స వాల సందర్భంగా నిర్వహించిన కబడ్డీ టోర్నీ, గిరక బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై పోటీలను ప్రారంభించారు. ముందుగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు బాసు శ్యామల, హనుమంతు నాయుడు గ్రామస్తులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభు త్వం రైతుల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగిందని అన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిం దన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. కబడ్డీ మన భారత దేశపు క్రీడ అని క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మోనేష్, నూర్ పాషా, తిరుమలేష్,రాజు నాయుడు, వాల్మీకి నాగరాజు, ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్, తిమ్మప్పగౌడ్, బీ.కె.కృష్ణ, రామకృష్ణ, మద్దిలేటి, నరసింహులు, ఆంజనేయులు, బీ.కే.వెంకటేష్, భీమేష్, వీరేష్, నల్లగట్ల రాముడు, బీ.కే.లింగన్న, శేఖర్ గౌడ్, తిమ్మన్న, కామేష్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అలంపూర్ కోర్ట్‌లో ఈ సేవ కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఈ సేవా కేంద్రాన్ని మంగ ళవారం తెలంగాణ హై కోర్ట్ జహాన్ ప్రధాన న్యాయమూర్తి వేర్చు వాల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా అలంపూర్‌లో ఈ సేవా కేంద్రాన్నీ స్థానిక న్యాయమూర్తి మిథున్ తేజ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు నేరుగా సేవ కేంద్రానికి వచ్చి వారి కేసు వివరాలను తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ సేవా కేంద్రం నుండి ప్రస్తుతం కోర్టు ద్వారా పొందుతున్న సేవలు మరింత వేగవంతంగా పొంద టానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్, న్యాయవాదులు కె.వి తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి



- బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బీచుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల నుంచి కలెక్టరేట్ కు 18కిలో మీటర్లు ర్యాలీగా నడుచుకుంటూ రావడం దురదృష్టకరం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలలో వసతి గృహాలలో కేజీబీవీలో మధ్యాహ్న భోజన పథకంలో మౌలిక వసతులు కల్పిం చాలన్నారు. విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తూ.. అసభ్య పద జాలంతో టార్చర్ చేస్తూ వసతులు కల్పించక, లోపలికి తల్లిదండ్రులు గాని ఎవ రిని గాని రానివ్వకుండా గేట్లు వేసుకొని లోపల ఏం జరుగుతుందో బయటికి తెలవనీయకుండా మానేజ్ చేస్తున్న బీచుపల్లి పాఠశాల రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాచిపోయిన చద్రాన్నంను పెట్టడం, నీళ్ల లేకపోవడం వలన రెండు రోజులకు ఒకసారి స్నానం చేస్తున్నమని విద్యార్థులు వాపోతున్నారని అన్నారు. ఈ రకంగా విద్యార్థులను చిత్రహింసలు పెడుతున్నటువంటి ఆ ప్రిన్సిపాల్‌ను ఒక్క క్షణం కూడా ఉండనివ్వకుండా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- షీ టీమ్ పోలీసులు



నారాయణపేట :

అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య సూచిం చారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టీ సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. మంగళవారం ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు.. సింగారం గేట్ దగ్గర ఉన్న సోషల్ వెల్ఫేర్ స్కూల్, కళాశాలలో విద్యార్థులకు వలు సామా జిక అంశాలపై షీ టీం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రతగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పాఠ శాల, కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులు ఎవరైన వేధింపులకు గురైతే షీ టీమ్ పోలీసుల నంబర్ 8712670398 కు లేదా డయల్ 100 కు సమా చారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యా ర్థులు సెల్ ఫోన్ వినియోగానికి దూ రంగా ఉండాలని, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిరోజు క్రీడలు ఆడాలని క్రీడలు ఆడడం వలన శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, చదువుపై దృష్టి సారిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీపీఓకు వినతి



నారాయణపేట

గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే టోకెన్ సమ్మెను విజయవంతం చేయా లని కోరుతూ నారాయణపేట జిల్లా డీపీఓకు సమ్మె నోటీసును సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి ఆధ్వ ర్యంలో మంగళవారం డీపీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి మాట్లాడుతూ ఈ నెల 6న జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం తీవ్ర ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, మహేష్, కాశప్ప పాల్గొన్నారు.

జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు.. కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ - ధన్వాడ

ఈ నెల 25 నుంచి 28 వరకు ఛత్తీశ్‌ఘడ్ రాష్ట్రంలోని కోరుబాలో జరిగే 68వ జాతీయ స్థాయి (ఎస్‌జీఎఫ్ఐ) పాఠశాల క్రీడా సమైక్య నెట్ బాల్ పోటీలకు కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు నెట్ బాల్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపాల్ రాజారాం , పీడీ కోచ్ డా. రామ్మోహన్‌గౌడ్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో అరవింద్, చరణ్‌లు , 19 సంవత్స రాలలోపు బాలుర విభాగంలో సీ. శ్రీనులు తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొనుటకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు నవంబర్ నెలలో కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి ఈ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల కొండాపూర్ గిరిజన గురుకులం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , సాంబయ్య, నాయక్ ,ఆంజనేయులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పీఎం కిసాన్ యోజన..

జిల్లా రైతులకు లబ్ధి చేకూర్చాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రధాన మంత్రి కిసాన్ యోజనను జిల్లా రైతులకు లబ్ధి చేకూర్చాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 2019 ఫిబ్రవరి 1 కంటే ముందే భూమి ఉన్నప్పటికీ పాస్ బుక్ రాలేక పోవటం వల్ల జిల్లాలో చాలా మంది రైతులకు పీఎం కిసాన్ డబ్బులు అందడం లేదని, అలాంటి రైతులు ఇప్పుడు మీ - సేవ లేదా సాధారణ సేవా కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు పీఎం కిసాన్ యోజన పథకానికి సంబం ధించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన రైతులకు పీఎం కిసాన్ యోజన పథకాన్ని వర్తింపచేయాలన్నారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, సీ ఎస్ సీ కేంద్రాల నిర్వాహకులు పీఎం కిసాన్‌యోజన పోర్టల్‌ను ఒకటికి రెండుసార్లు పరిశీలించి రైతుల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ రైతు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డుతో పాటు లింక్ డాక్యుమెంట్ (మాకు భూమి 2019 కంటే ముందే ఉందని నిర్ధారించే పహాణీ, ఆర్ వో ఆర్) తో జత పర్చి పీఎం కిసాన్ యోజన కోసం దర ఖాస్తు చేసు కోవాలన్నారు. అనుమానాలుంటే మండల వ్యవ సాయ శాఖ అధికారులను, ఏ.ఈ.ఓ తో నివృత్తి చేసుకోవాలని సూ చించారు. పీఎం కిసాన్ యోజన పో ర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని రైతులకు ఆ పథకాన్ని వర్తింపచేయడానికి ఏ వో లు, ఏ ఈ వో లు మీ సేవా, సీ ఎస్ సీ కేంద్రాల నిర్వాహకులు కృషి చేయాలన్నారు. ఒక వేళ రైతు చని పోతే వార సత్వంగా వారి పిల్లలకూ పథకం వర్తిస్తుందని, అలాంటివారు తమ తం డ్రికి పీఎం కిసాన్ యోజన లబ్ధిపొందినట్లు ప్రూఫ్ పెడితే సరిపోతుందని తెలిపారు.

హామీలను అమలు చేయాలి : టీఎస్ యూటీఎఫ్

నారాయణపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మెనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా అధ్యక్షులు కే.శివ రాములు అధ్యక్షతన జరిగిన జిల్లా నాలుగవ మహాసభ లక్ష్మీ బంకేట్ హాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అధికారంలోకి రావడానికి మాత్రమే కాదని వచ్చిన తర్వాత అమలు చేయాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు వాయిదాల కరువు భత్యాలను విడుదల చేయాలని, తెలంగాణ రెండవ పీఆర్సీ నివేదికను తెప్పించి మెరుగైన ఫిట్మెంట్తో జూలై 2023 నుంచి అమలు చేయాలన్నారు. కేజీబీవీ, యూ ఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్స్ అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, మధ్యాహ్న భోజనం ధరలను పెంచాలని, నెలనెలా బిల్లులను విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను పదోన్నతులకు నిర్వహించాలన్నారు . రిటైర్డ్ ఉపాధ్యా యులకు, ఉద్యో గులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పరచాలని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరి ంచాలన్నారు. పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమో దించారు. అంతకు ముందు ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మణ్ , యూ టీఎఫ్ పతకాన్ని డబ్బులు చంద్రశేఖర్ ఆవిష్కరించారు. తదుపరి జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షు నిగా కే. శివరాములు, ప్రధాన కార్యదర్శిగా ఏ.వెంకటస్వామి ఉపా ధ్యక్షులుగా కే.బాలాజీ ,జయశ్రీ కోశాధి కారిగా కే. భీమయ్య, జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా వెంకటప్ప, రఘు పాల్ పాల్గొన్నారు. వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు డి. రాజు, మోహన్, శ్రీనివాస్ కృష్ణ గౌడ్, ఆత్మ లింగం తీర్థ, మల్లికార్జున్, భీమప్ప ,రవికుమార్ రాఘవేంద్ర చారి, రాజేష్, పార్వతి, రవీందర్ రెడ్డి, నాగరాజు, గంగాధర్, అశోక్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ - నారాయణపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌ను పార్లమెంట్ ఉభయ సభలో అవమానంగా, వ్యంగ్యంగా, కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా మాట్లాడిన తీరు, భాష, యాసను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వారి మాటలను ఉల్లంఘిస్తూ అంబేద్కర్ అనే పదం ఒక ఫ్యాషన్‌గా మారిందని, ఒక జపంలా భజన చేస్తూ ఉంటే అదే అంబేద్కర్ కు బదులు దేవుని జపం చేసిన పుణ్యం వచ్చేదని, అంబేద్కర్‌ను వ్యంగ్యంగా అవమానించడం హేయమైన చర్యగా తీసుకొని, అమిత్‌షాతో మాఫీ చెప్పించి, కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సన్మాన్ మార్చ్ నిర్వహిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు సన్మాన మార్చ్ చేసుకుంటూ కలెక్టరేట్ కార్యాలయ ముట్టడికి మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు. పోలీసులు వీరిని అడ్డుకునేందుకు శాసనపల్లి రోడ్డు దగ్గర ప్రయత్నించగా ముందుకు కదం తొక్కి కదలగా పోలీసులు చేసేది ఏమీ లేక వారెంబడే అనుసరిస్తూ వెళ్లారు. కలెక్టరేట్ గెట్ దగ్గర కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, ధన్వాడ మండల అధ్యక్షుడు నరహరి, మరికల్ మండల అధ్యక్షులు బెలుగుంది వీరన్న, దామరగిద్ద మండల పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప , కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల శివకుమార్ మున్సిపల్ కౌన్సిలర్లు సలీం మహేష్, బండి ఆనంద్ ,ఎంకు గౌడ్, ప్రసాద్, డాక్టర్ సాయి బాబా, అసునోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను కేబినెట్ నుంచి తప్పించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తక్షణం క్యాబినెట్ నుంచి అమిత్‌షాను తప్పించాలని, లేకపోతే మక్తల్ నుంచే పెద్ద ఎత్తున నిరసన బాటపడతామని హెచ్చరించారు. దేవుళ్లతో సమానంగా అంబేద్కర్‌ను ప్రజలు పూజిస్తారని... అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే బీసీ, ఎస్సీ ,ఎస్టీలు, అగ్రవర్ణాల పేదలు సంక్షేమ ఫలాలను పొందుతున్నారని అన్నారు. సామాన్య వ్యక్తి సైతం ఎమ్మెల్యేగా ఉన్నాడంటే అందుకు కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అని అన్నారు. రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలు సైతం రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ప్రమాణస్వీకారం చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏఐసీసీ పిలుపుమేరకు దేశ వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, అమిత్ షాను బర్తరఫ్ చేసే వరకు వెనక్కి తగ్గేది లేదని అన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను ఇచ్చిందని, అటువంటి రాజ్యాంగాన్ని కించపరిస్తే కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోదని తేల్చి చెప్పారు. సినీ స్టార్ అల్లు అర్జున్ థియేటర్ ఘటన విషయంలో సైతం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల పక్షాల నిలి చారని, సామాన్యుడి కుటుంబం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ మద్దతు పలికి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజల పక్షాన తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అ న్నారు. అనంతరం మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు కనివిని ఎరుగని రీతిలో విజయ వంత మయ్యాయని, ప్రతి ఒక్కరూ కురు మూర్తి, మన్యంకొండ జాతర తరహాలో అద్భుతంగా జరిగాయని ప్రజలు చర్చించుకున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. జాతర ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు తోడ్పడిన ప్రతి ఒక్కరికీ చేతులు జోడి ంచి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి నారాయణ, చంద్రకాంత్ గౌడ్, ఎ. రవి కుమార్ ,కోళ్ల వెంకటేష్, కున్ని నాగేందర్ , కావలి ఆంజనేయులు, రాయికోడ్ ఆనంద్, వల్లంపల్లి లక్ష్మణ్, శంషుద్దీన్, కావలి తాయప్ప, నూరుద్దీన్, పంచలింగాల నగేష్, బోయ నరసింహ, సాదిక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్లే పల్లి రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి భాస్కర్ , బ్యాగర్ సురేష్, శేఖర్ , రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గత 15 రోజుల నుంచి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాజీవ్ మార్గ్ రోడ్డులో చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా 20వేల మంది జిల్లాలో 455 మంది వివిధ స్థాయిలలో కాంట్రాక్టు పద్ధతిలో చేస్తున్నా సమగ్ర శిక్ష ఉద్యోగు లం దరినీ రెగ్యులరైజ్ చేయా లని అన్నారు. గత 18 సంవత్సరాల నుంచి విద్యా రంగంలో సేవ చేస్తున్న వీరి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరి ంచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభు త్వంపై ఉన్నదన్నారు. ఇప్పటికే కే.జీ.బీ.వీ, యు.ఆర్.ఎస్ పాఠశాలల్లో విద్యాబోధన కొనసాగకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యా ర్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్చలకు ఆహ్వానించి వీరి డిమాండ్‌లను నెరవేర్చాలని అన్నారు. స్థానికంగా ఉన్న కలెక్టర్ న్యాయబద్ధమైన డిమాండ్‌నురాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని, స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికైనా సిద్ధం కావాలన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి మీ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకై మీ వెంట నడు స్తుందని అన్నారు. జిల్లాలో సుమారు 455మంది ఉద్యోగులు గత 15 రోజుల నుంచి రోడ్లపై టెంట్లు వేసుకొని సమ్మె చేస్తున్న ఇప్పటిదాకా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకపోవడం గమనార్హం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు హుస్సేనప్ప, మహి ళా అధ్యక్షురాలు ఎస్పీ ప్రణీత జనరల్ సెక్రెటరీ గోపాల్‌లతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు , నాయకులు విష్ణు, చిన్న రాముడు, బలరాం నాయుడు, వెంకట్రాములు, మల్దకల్, లక్ష్మన్న, భూపతి గోపాల్, ఆశన్న మీసాల కిష్టన్న, అవ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాప్రధాన కార్యదర్శిగా ఈడిగా మహేష్‌గౌడ్



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా సామాజిక ఉద్యమకారులు ఈడిగ మహేష్ గౌడ్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లా డుతూ ప్రజలు తమ హక్కులు, విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జాతీయ, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు.. పనిచేయాలని, పూర్తి స్థాయి జిల్లా కమిటీతో పాటు జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని మం డల కమిటీల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేయాలని , మేధావులను భాగస్వామ్యం చేయా లని సూచించారు. నూతనంగా నియామకమైన జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశంలకు కృతజ్ఞతలు తెలుపుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం తమకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నీతి నిజాయితీతో నిర్వహిస్తు, సంస్థ నియమ ,నిబంధ నలకు లోబడి పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతినీ బయటకుతీస్తూ, సమాచార హక్కు చట్టంపై పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్ర మాలను చేపడ్తామని అన్నారు.

సవరమ్మ, జడలమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో సవరమ్మజడలమ్మ అవ్వ నూతనంగా గుడి నిర్మించారు. మంగళవారం సవరవమ్మ, జడలమ్మ విగ్రహాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన చేశారు. అనంతరం మధ్యాహ్నం మాచర్ల గ్రామానికి చెందిన వెంకటస్వామి గౌడ్ కూతురు అమెరికాలో స్థిరపడి ఉన్న నవ్య శ్రీ కేదార్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలోని గ్రామస్తులు, పెద్దలు , యువకులు , మహిళలు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

బట్టల షాప్ ప్రారంభం

నవతెలంగాణ - ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి చౌరస్తాలో మంగళవారం శాసనూల్ గ్రామానికి చెందిన సీ. రవి నూతన బట్టల షాప్‌ను ఎర్రవల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొమనాద్రి పోతురాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీ రవికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొమనాద్రి పోతురాజు , చాకలి బీచుపల్లి , కాశే పోగు బీచుపల్లి , జీ. వెంకటేశ్వరులు , టీ నడిపి ఎల్లప్ప , నరేష్ , రాయల్ పాల్గొన్నారు.

భౌతికకాయానికి నివాళి

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలం చెట్లమల్లాపురం గ్రామానికి చెందిన తాంబేలు రాముడు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నూర్ పాషా, మల్లాపురం రవి, లోకేష్, నల్లగట్ల రాముడు, వడ్డే తిమ్మప్ప, మద్దిలేటి, రాముడు, శివప్ప, ఆంజనేయులు ఉన్నారు.

ఆర్థికసాయం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన కటికే కృష్ణోజి (కిట్టు) ఈ నెల 13న మృతి చెందారు. దీంతో 2006 సంవత్సర 10వ తరగతి విద్యార్థులు ఆ కుటుంబానికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో చేతనైనంత సహాయం చేయా లని కలసి కట్టుగా మొత్తం రూ. 32000లు ఆయన భార్య,అన్నాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ.శంకర్ , బీ. పోలన్న, ఎ.లక్ష్మణ్, కే.వీరన్న, యం. జంబన్న, టీ.రవి చంద్ర, పీ.సుదర్శన్, జీ.విశ్వనాథ్, పీజీ రమేష్, కే.శివ రాజ్, పిజీ. నర్సప్ప, వీ. సురేష్, పీజీ.ఈరన్న, కేటీ. రామకృష్ణ పాల్గొన్నారు.